# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

ఆదివారం 19 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 19, 2023

KAMAREDDY

పేజీలు : 8
PAGES


- ధరణితోనే బాగుపడ్డ రైతుల బతుకులు
- పోర్టల్ ఎత్తేస్తే మళ్లీ ఆగమే..
- హస్తం.. దరిద్రానికి నేస్తం
- అవకాశమిస్తే దళారీ వ్యవస్థను తెస్తారు
- కేసీఆర్‌ను గెలిపిస్తే కామారెడ్డికి నిధుల వరద
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- భిక్కనూర్, బీబీపేట్ మండలాల్లో మంత్రి రోడ్‌షో

**దరిద్రానికి నేస్తం..** హస్తం. ఆ పార్టీకి అవకాశమిస్తే మన బతుకులు మళ్లీ ఆగమవుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. కటిక చీకట్ల కాంగ్రెస్ కావాల్నా.. 24 గంటల కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్ కావాల్నా? ప్రజలు ఆలోచించాలని సూచించారు. కామారెడ్డిలో పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్ తరఫున కేటీఆర్ శనివారం భిక్కనూర్, బీబీపేట మండలాల్లో ప్రచారం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి 50 ఏండ్ల పాటు ఏలిన కాంగ్రెస్ పార్టీ చేసిన మేలు ఏమిటో ప్రజలు ఆలోచించాలన్నారు. 'ధరణితోనే రైతులు బతుకులు బాగుపడ్డాయి. ధరణి పోర్టల్‌ను ఎత్తేస్తామని కాంగ్రెస్ చెబుతున్నది. అలాంటి వాళ్లకు మళ్లీ అవకాశమిస్తారా?' అన్నది రైతులు ఆలోచించాలన్నారు. కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్న కేసీఆర్‌తో ఈ ప్రాంతానికి నిధుల వరద వస్తుందన్నారు. ముఖ్యమంత్రే మీ ఎమ్మెల్యే అయితే అభివృద్ధికి కొదువ ఉండదని, కామారెడ్డి అద్భుత ప్రగతి సాధిస్తుందన్నారు.

– నిజామాబాద్, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/భిక్కనూర్, బీబీపేట

# కాంగ్రెస్ కావాల్నా? కరెంట్ కావాల్నా..

## ప్రజలే ఆలోచించుకోవాలి..

-మధ్య పేజీల్లో..




రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

కేటీఆర్ ప్రసంగానికి చేతులెత్తి మద్దతు తెలుపుతున్న జనం

# ధరణి తీసేస్తే మళ్లీ ఆగమే..

- కాంగ్రెసోళ్లకు రైతుల కష్టాలు ఏం తెలుసు
- రైతులను బానిసలు చేయాలని చూస్తుండ్రు
- పాత పద్ధతి వస్తే మళ్లీ తిప్పలు తప్పవు
- కాంగ్రెస్ తీరుపై అన్నదాతల ఆగ్రహం

-వివరాలు 6 లో..



**కాంగ్రెసోళ్లకు** రైతుల కష్టాలు ఏం తెలుసు.. ధరణి ఎత్తేస్తామని అడ్డగోలుగా మాట్లాడుతున్నారని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాత పద్ధతిని ప్రవేశపెడతామని ప్రకటించడంపై రైతులు తీవ్ర స్థాయిలో స్పందిస్తున్నారు. ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామంటున్న కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నారు.

– ధర్పల్లి/కోటగిరి, నవంబర్ 18

# కాంగ్రెస్ వస్తే గోస.. బీఆర్ఎస్‌తోనే భరోసా

- బీజేపీ, కాంగ్రెస్ ఢిల్లీ పార్టీలు
- వాళ్లకు ఓటేసి మోసపోవద్దు
- కారు గుర్తుకు ఓటేస్తే బాగుపడతాం.. కాంగ్రెస్‌కు వేస్తే బాధ పడతాం
- మంత్రి హరీశ్‌రావు
- బోధన్, అర్బన్, ఆర్మూర్ సెగ్మెంట్లలో ప్రచారం



నిజామాబాద్‌లో నిర్వహించిన రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

-మధ్యపేజీల్లో..